**LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING**
**(AUTONOMOUS)**
**Accredited by NAAC with 'A' Grade (GPA: 3.20 out of 4), MHRD India Rankings NIRF-2022 (Rank-Band: 251-300)**
**Accredited by NBA under Tier-I (ECE, EEE, ME, CSE & IT), Approved by AICTE, New Delhi and Affiliated to JNTUK, Kakinada**
**L.B.Reddy Nagar, Mylavaram-521230, N.T.R Dist, Andhra Pradesh, India.**

## *DEPARTMENT OF NATIONAL SERVICE SCHEME*

**Name of the Program:** Anti-Ragging Awareness Program

**Date of the Program:** 26-08-2023

**No. of Students Participated:** 600

**Brief Report of the Program:**

LBRCE NSS Unit had conducted a Awareness Program on Anti-ragging on 26th August, 2023 for the second year to eradicate ragging in college campus .The Mylavaram, circle inspector, sub inspector and Asst. commissioner of police has attended this program.The programme began ceremoniously at 2.30 P.M. Inaugurated by Dr.K. Appa Rao, Principal, Sri G Srinivasa Reddy, President, Dr.B Siva Hari Prasad and Chief Guest Finally. Sri G Srinivasa Reddy , President of LBRCT, clearly explained It often takes a malignant form wherein the newcomers may be subjected to psychological or physical torture. our college Principal Dr K Appa Rao, who Any disorderly conduct whether by words spoken or written or by an act which has the effect of teasing, treating or handling with rudeness any other student participants about their responsibility towards in awareness program.

**Photos:**




**Principal Dr. K. Appa Rao garu addressed the Gathering**




**Sri M.Ramesh, ACP addressing the students to Anti ragging**



***Prizes and certificates were distributed to students who have participated in Elocution and Logo Design competitions.***

**Press Clippings:**

## ప్రతి విద్యార్థి ర్యాగింగ్ కు దూరంగా ఉండాలి







**నమస్తే-శ్రీతేజన్యూస్, మైలవరం:** ప్రతి విద్యార్థి ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని మైలవరం ఏసిపి ఎం రమేష్ అన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం యన్.యస్.యస్ విభాగం ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు యాంటీ రాగింగ్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసిపి. ఎమ్. రమేష్ అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థిని విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ పై అవగాహన చాలా ముఖ్యమని, ప్రతి ఒక్కరు క్రమశిక్షణ తో మెలిగి మొదటి సంవత్సరం విద్యార్థులతో చెడుగా ప్రవర్తించకుండా, ర్యాగింగ్ కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. అందరితో కలసి మెలసి ఉండాలని, ప్రతి విద్యార్థి, విద్యార్థిని తాను ఎంచుకున్న విభాగంలో ఇష్ట పడి, కష్టపడి చదివిఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ర్యాగింగ్ కార్యక్రమాలలో పాల్గొని బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరితో సోదర భావంతో మెలగాలని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణ తో మంచి విద్యావంతులుగా ఎదగాలని, ర్యాగింగ్ భూతానికి దూరంగా ఉండాలని, ర్యాగింగ్ వల్ల ఎదురయ్యే పరిణామాలు, వివిధ సెక్షన్ యొక్క శిక్షల గురించి విపులంగా వివరించారు. ఎస్సై. హరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కళాశాల లో, కళాశాల వెలుపల సత్ప్రవర్తన తో మెలగాలని, ర్యాగింగ్ కు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. కళాశాల లోనే ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం అని, తోటి విద్యార్థిని, విద్యార్థుల పై ర్యాగింగ్ కి పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, వాహన ప్రమాదాలకు గురి కాకుండా నిర్దిష్ట వేగంతో ప్రయాణించాలని తెలిపారు. తమ కళాశాల ర్యాగింగ్ ఫ్రీ కళాశాల గా గుర్తింపు పొందిందని ఆహుతులకు తెలియజేసారు. ఈ సందర్భంగా ఇలాంటి యాంటీ ర్యాగింగ్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. అనంతరం యాంటీ ర్యాగింగ్ పై వ్యాస రచన, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కె.హరినాథ రెడ్డి, యన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్, యాంటీ ర్యాగింగ్ సెల్ ఇంచార్జి శీలం శ్రీనివాస రెడ్డి, వివిధ విభాగపు కో-ఆర్డినేటర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ కు పాల్పడి భవిష్యత్తు ను పాడుచేసుకోవద్దు-ఏసీపీ రమేష్

● యల్ బిఆర్ సిఈ లో యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు









**మైలవరం, ఆగష్టు 26 (వార్తాప్రభ) :** ర్యాగింగ్ కు పాల్పడి విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు ను పాడుచేసుకోవద్దని ఏసీపీ యమ్.రమేష్ పేర్కొన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో యన్.యస్.యస్ విభాగం ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కలిగిఉండటం చాలా ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణ తో కలిగి మొదటి సంవత్సరం విద్యార్థు లతో చెడుగా ప్రవర్తించకుండా, ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు తాము ఎంచుకున్న విభాగం లో కష్ట పడి, ఇష్ట పడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల కు, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ప్రతి ఒక్కరితో సోదర సోదరీ భావంతో మెలగాలన్నారు మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.కె.ఎన్. మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి విద్యావంతులుగా ఎదగాలని అన్నారు. ర్యాగింగ్ భూతానికి దూరంగా ఉండాలని, ర్యాగింగ్ వల్ల ఎదురయ్యే పరిణామాలు, వివిధ సెక్షన్ లు శిక్షల గురించి విపులంగా విద్యార్థులకు వివరించారు. ఎస్ఐ ఎస్.హరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు కళాశాలలో అలాగే కళాశాల వెలుపల కూడా సత్ప్రవర్తనతో మెలగాలని, ర్యాగింగ్ కు, డ్రగ్స్ కు దూరంగా ఉండా లని సూచించారు. యువతీ యువకులు చెడ్డ దారులు వైపు మరలకుండా వారు ఎంచుకున్న విభాగంలో నిష్ణాతులుగా తయారవ్వాలని విజ్ఞప్తి చేశారు. కళాశా లలోనే ఉపాధి అవకాశాన్ని పొందాల న్నారు. ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ ర్యాగింగ్ చట్ట రీత్యా నేరమనీ, తోటి విద్యార్థిని ,విద్యార్థుల పై ర్యాగింగ్ కి పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. వాహన ప్రమాదాలకు గురి కాకుండా నిర్దిష్ట వేగంతో ప్రయాణించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని, మద్య పానానికి, ధూమపానానికి దూరంగా ఉండాలని కోరారు. లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ర్యాగింగ్ ఫ్రీ కళాశాలగా గుర్తింపు పొందిందని ఆహుతులకు తెలియజేశారు. అనంతరం ఏ సీ పీ రమేష్ సిఐ, ఎస్ఐ, ప్రిన్సిపాల్ తో యాంటీ ర్యాగింగ్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. అలాగే విద్యార్థినీ, విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ మీద వ్యాస రచన, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కె.హరినాథ రెడ్డి, యన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్, యాంటీ ర్యాగింగ్ సెల్ ఇంచార్జ్ శీలం శ్రీనివాస రెడ్డి, వివిధ విభాగపు యాంటీ ర్యాగింగ్ కో-ఆర్డినేటర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

| | |
|---|---|
| **Dr. B Siva Hari Prasad** | **Dr. K.Appa Rao** |
| NSS Programme Officer | Principal |